# వాస్తవం
డెయిలీ.కామ్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక
సోమవారం
05.01.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)









# కనీవినీ ఎరగని రీతిలో
# మహా జాతర

ఘనంగా సమ్మక్క జాతర నిర్వహణ ఏర్పాట్లు

మేడారం పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు


యుద్ధ ప్రాతిపదికన ఆలయ పునరుద్ధరణ పనులు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి

మేడారం మహా జాతర పరిసరాలను జోన్స్, సెక్టార్స్ వారిగా ఏర్పాటు చేసుకొని పారిశుద్ధ్య పనులను చేపట్టాలని, పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులైన, కాంట్రాక్టర్లైన కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి ఆలయ ప్రాంగణ ల్యాండ్ స్కేపింగ్ పనులను, ప్రధాన ఆర్చి నిర్మాణ పనులు, హరిత హొటల్ జంక్షన్ సుందరీకరణ, రహదారి నిర్మాణ పనులను, జంపన్న వాగు స్నాన ఘట్టాలను, లెవెలింగ్ పనులను , నీటి నిల్వ కోసం ఏర్పాటు చేస్తున్న ఆనకట్టల నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించారు.

9





# కేసీఆర్ నాయకత్వంలో
# మరో జలపోరాటం

- కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఎంతనో కూడా రేవంత్‌కు అవగాహన లేదు
- వీళ్లు తెలంగాణ నీటి హక్కులను కాపాడుతరా..?
- కృష్ణా జలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతాం
- మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి

8



### మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు : జగ్గారెడ్డి



# ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు

### మంత్రి పొంగులేటి క్లారిటీ



**ఖమ్మం, జనవరి4 :** తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఖమ్మం రూరల్ ఏదులాపురం మున్సిపాలిటీ టెంపుల్ సిటీ చిన్నతండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడారు. పేద వారికి భద్రత కల్పించాలని అనేక కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. కేసీఆర్ ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులకు చాలీచాలని భోజనం పెట్టిందని ఆరోపణలు చేశారు. తమ ఇందిరమ్మ ప్రభుత్వంలో మెస్ చార్జీలతో పాటు కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షమం రెండు కళ్లలా చేసుకుంటూ పోతున్నామని చెప్పుకొచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా బొమ్మలు చూపించమన్నారు. ఏప్రిల్‌లో రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు.

# వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్స్



వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించడంతో తాత్కాలిక అధ్యక్షురాలిగా ఆ దేశ ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ నియమితులయ్యారు. రోడ్రిగ్స్‌ను తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమిస్తున్నట్లు ఆ దేశ సుప్రీంకోర్టు ప్రకటించింది.

8

# నవీన ఫెర్టిలైజర్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



## ప్రొప్రైటర్ నేతికుంట సత్యనారాయణ

వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామంలోని ఎరువుల దుకాణం నవీన ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆదివారం నవీన ఫెర్టిలైజర్స్ షాపు యాజమాని నేతికుంట సత్యనారాయణ స్వయంభు శ్రీ లక్ష్మనరసింహస్వామి దేవాలయంలో స్వామి వారి పాదాల వద్ద క్యాలెండర్ను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ నవ్య నాగరాజుగౌడ్, ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులతో కలిసి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతికుంట సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ కొత్త ఆంగ్ల సంవత్సరంలో రైతులకు పంటలు బాగా పండి సుఖ సంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవనం సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రియాంక, పాలకవర్గ సభ్యులు సాయం బాబు, కొమ్ము సురేష్, గుజ్జుల స్వామి, ఆరిఫ్ ఖాన్, రాజశేఖర్ రెడ్డి, వీరబోయిన మమత ముదిరాజ్, నేతికుంట నవీన, ఏషం మనిషా, నాయకులు ఎరుకల నరసింహ, రమేష్, చంద్రయ్య, మల్లేష్ యాదవ్, శ్రీశైలం, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్కులు

## జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మున్సిపల్ ఓటర్ జాబితాలో సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేసినట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ పరిధిలో ఇటీవల విడుదల చేసిన ఓటర్ జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆయా మున్సిపల్ కమిషనర్ల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఆయా మున్సిపాలిటీల పరిధిలో వార్డుల వారీగా ఓటర్ల జాబితా ఇంటి నంబర్ల ప్రతిపాదికన మున్సిపల్ కార్యాలయాల నోటీస్ బోర్డు పైన ప్రచురితం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఎవరికైనా తమ ఓటు తమ ఇంటి నంబర్ కు అనుగుణంగా కాకుండా వేరే వార్డు లో పడినట్లైతే, వారు ఆక్షపణలు ఆయా మున్సిపల్ కార్యాలయములో ఈ నెల 9 వ తేదీలోగా లిఖిత పూర్వకంగా ఆయా మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల లో ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ఆయా వార్డులకు సంబంధించిన ఓటర్ జాబితా అక్కడ అందుబాటులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

## అన్నారంలో నీటి సమస్యకు

# సత్వర పరిష్కారం

## సర్పంచ్ చొరవతో చేతిపంపుకు మరమ్మతులు

వాస్తవం : తుంగతుర్తి





గ్రామంలోని 8,9వ వార్డుల పరిధిలో, ఏర్పుల మేడయ్య ఇంటి సమీపంలో ఉన్న చేతిపంపు గత కొద్ది రోజులుగా మరమ్మతులకు గురైంది. దీనివల్ల స్థానికులకు నీటి ఇబ్బందులు తలెత్తడంతో, విషయం తెలుసుకున్న సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి తక్షణమే స్పందించారు. ఆదివారం నాడు వార్డు సభ్యులు బింగి వెంకటేశ్వర్లు, బల్లెం ప్రవీణ్ పర్యవేక్షణలో అవసరమైన నూతన పరికరాలను తెప్పించి, చేతిపంపును పూర్తిగా బాగు చేయించారు. దీంతో స్థానికులకు తాగునీరు అందుబాటులోకి రావడంతో వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది కారోబార్ అనిల్ కుమార్, సోమలక్ష్మ, సునీత, నవీన్, బోస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

### మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే



వాస్తవం : మద్నూర్

కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలోని ఆదివారం రోజున రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఎవరు నిరాశ చెందవద్దని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. మద్నూర్, మండలంలోని హండె కేలూర్ గ్రామాల్లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష బన్ని పటేల్, కృష్ణ పటేల్, మెనూర్ గోవింద్, మాజీ సర్పంచ్ సూర్యకాంత్, మాజీ సర్పంచ్ గఫార్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహులు గౌడ్, మేనాటి నాయకులు సుల్తాన్, బి ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు



వాస్తవం : సిరిసిల్ల

రవాణా శాఖ అద్వర్యం లో నిర్వహించే రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఆదివారం డ్రైవర్ లకు ఎల్ వి ప్రసాద్ ఐ ఇనిస్టూట్ సౌజన్యంతో సిరిసిల్లలో 200 మంది రాజన్న సిరిసిల్ల జిల్లాకు సంబందించిన సరుకు, ప్రయాణికులను చేరవేసే డ్రైవర్లకు కంటిపరీక్షలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా రవాణాశాఖ అధికారి లక్ష్మణ్, మోటారువాహనాల తనిఖీ అధికారి వంశీధర్, సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి రజని, పృథ్వీరాజ్ వర్మ, సిబ్బంది, ఆర్ టిఎం మెంబెర్ సంగీతం శ్రీనాథ్ పాల్గొన్నారు.

### గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశ పరీక్షకు

# దరఖాస్తుల ఆహ్వానం

### ఈ నెల 21వ తేదీ వరకు గడువు

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)



గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశానికి నిర్వహించనున్న పరిక్ష కోసం అర్హులైన విద్యార్థులు నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్ట ర్ గరిమ అగ్రవాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఈఐఎస్, టీజీటీడబ్ల్యూఆ ర్ఈఐఎస్, ఎంజేపీ టీబీసీ డబ్ల్యూఆర్ఈఐఎస్, టీజీఆర్ ఈఐఎస్ గురుకులాల్లో 2026- 2027 విద్యా సంవ త్సరంలో ఐదో తరగతిలో నూతన ప్రవేశానికి, అలాగే ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఉన్న ఖాళీల భర్తీకి వచ్చే నెల (ఫిబ్రవరి) 22వ తేదీన ప్రవేశ పరీక్ష ఉదయం 11 గం నుంచి మధ్యాహ్నం1 గం వ రకు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రవేశ పరీక్ష కోసం ఈ నెల 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవ చ్చని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ద రఖాస్తు చేసుకునేందుకు కావాల్సిన సర్టిఫికెట్లుకుల, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ కార్డు నెంబర్, పుట్టిన తేదీ సర్టిఫికేట్, ఫోటోలు కావాలి.

### కాటారం మండల బిఆర్ఎస్

# మైనార్టీ సెల్ అధ్యక్షనిగా షేక్ మున్వర్



వాస్తవం : కాటారం
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల బిఆ ర్ఎస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షనిగా షేక్ మున్వర్ ఎన్నికయ్యారు.కాటారం మండల కేంద్రానికి చెందిన షేక్ మున్వర్ ను మైనార్టీ సెల్ మండల అధ్యక్షనిగా నియ మించినట్లు మాజీ ఎమ్మెల్యే,మంథని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్ట మధుకర్ తెలిపారు.ఆది వారం కాటారం మండల కేంద్రంలోని అయ్యప్ప ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఈ నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా షేక్ మున్వర్ మాట్లాడుతూ,తన నియామకానికి సహకరించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ జడ్పీ చైర్‌పర్సన్ జక్కు హర్షిని రాకేష్, మాజీ అధ్యక్షుడు తోట జనార్ధన్, టిఆర్ఎస్ పార్టీ మండల ఇన్‌ఛార్జ్ అధ్య క్షుడు జోడు శ్రీనివాస్, కాటారం సర్పంచి పంతకాని స దవలి, పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. బిఆ ర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు మైనార్టీల తో పాటు అన్ని వర్గాల ప్రజలను ఏకం చేసి, రానున్న ఎమ్మెల్యే ఎన్నికల్లో పార్టీ విజయానికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని

## మర్యాదపూర్వకంగా కలిసిన నాగేష్ నాయక్



వాస్తవం : జూబ్లీహిల్స్
ముఖ్యమంత్రి స్థాయి నాయకుడిని కలవాలంటే చాలా నిబంధనలు,సెక్యూరిటీ నుండి దాటుకుంటూ వెళ్లి కలవాల్సిన పరిస్థితి. అటువంటి పరిస్థితి ని దాటుకుంటూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని సెక్రటేరియట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాతో ఘనంగా సన్మానించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గం, మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగేష్ నాయక్.ఈ సందర్భంగా నాగేష్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులు, పథకాలు ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉన్నాయని అన్నారు.. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు పథకాలు ప్రజలకు చాలా ఉపయోగపడుతున్నాయని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.

### మల్లుగారి సేవా కార్యక్రమాలు చూసి

# బీసీ నాయకుడిగా గర్వపడుతున్న

**బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు**



వాస్తవం : గంభీరావుపేట
గంభీరావుపేట మండల కేంద్రంలో అనేక మంచి సామాజిక కార్యక్రమాలు చేస్తూ, ప్రజల మన్నన పొందుతున్న మల్లు గారి నర్సా గౌడ్ కుటుంబాన్ని చూసి బీసీ నాయకునిగా గర్వపడుతున్నారని బీసీ సంక్షమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. ఆదివారం రోజున గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా రికార్డు మెజారిటీ తో గెలిచిన మల్లు గారి పద్మ నర్సాగౌడ్లను రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సంక్షమ సంఘం పక్షన శాలువాతో,పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పర్శ హన్మాండ్లు మాట్లాడుతూ,గంభీరావుపేట ప్రజలు మద్యం కు,డబ్బులకు, ప్రలోభ పడకుండా నిజాయితీగా ఓటు వేసి సర్పంచ్‌గా మల్లుగారి పద్మ నర్సా గౌడ్ లను గెలిపించినందుకు ఇక్కడి ప్రజలకు పర్శ హన్మాండ్లు ధన్యవాదాలు తెలిపారు.మల్లు గారి నర్సాగౌడ్ ఆధ్యాత్మిక రంగంలో, ప్రజాసేవలో,వృద్ధుల అనాధాశ్రమం వంటి విభిన్న రంగాలలో సేవా కార్యక్రమాలు చేస్తూ, ప్రజల మన్నన పొందుతున్నారని వీరిని సన్మానించడం హర్షణీయం అని పర్శ హన్మాండ్లు అన్నారు.ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటే భవిష్యత్తులో తప్పకుండా ఒకే వేదిక లేదా ఒకే పార్టీలో కలిసి పనిచేస్తామని పర్శ హన్మాండ్లు అన్నారు.ఈ సందర్భంగా మల్లు గారి నర్సా గౌడ్ మాట్లాడుతూ బీసీ బిడ్డగా రాష్ట్రంలోనే అత్యధికమైనటువంటి మెజార్టీ, నిజాయితీ ఓట్లతో గెలిచిన సందర్భంగా పర్శ హన్మాండ్లుఅభినందించి సన్మానం చేసినందుకు హృదయపూర్వకమైనటువంటి ధన్యవాదాలు తెలిపారు.దశాబ్దాల కాలం నుండి బీసీ సంక్షమం పట్ల బీసీల హక్కుల కొరకు నాయకత్వం వహిస్తూ,ఈ ప్రాంతంలో బీసీల ఎదుగుదలకు సహకారాన్ని కచ్చితంగా అందిస్తూ, బీసీ బిడ్డలకు అండదండగా ఉంటున్న బీసీ ఉద్యమ నేత పర్శ హన్మాండ్లు అన్నారు. భవిష్యత్ లో బీసీ హక్కుల కోసం కలిసి పోరాటం చేస్తామని మల్లు గారినర్సా గౌడ్ అన్నారు.కార్యక్రమంలో సిరిసిల్ల బీసీ సంక్షమ సంఘం పట్టణ అధ్యక్షుడు తడక కమలాకర్, ఎల్లారెడ్డిపేట మండల శాఖ అధ్యక్షుడు కంచర్ల రాజు,నాయకులు అక్క పెల్లి బాలయ్య,దేశెట్టి రాజశేఖర్,యువ నాయకులు నల్ల శ్రీకాంత్ ,గంభీరావుపేట బీసీ యువజన సంఘం అధ్యక్షులు ఎలక రాజు,సందీప్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో

## ఇరువురికి తీవ్ర గాయాలు



వాస్తవం : ఎల్లారెడ్డిపేట
ఎల్లారెడ్డిపేట మండల పరిధిలోని రాచర్ల బొప్పాపూర్ గ్రామ సమీపంలో గల సత్య పీరీల వద్ద ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాద వివరాలు ఇలా ఉన్నాయి.ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కిరణ్ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా సత్య పీరీల సమీపంలో గంభీరావుపేట మండలం గోరంటల గ్రామానికి చెందిన దత్తాత్రేయ గౌడ్ కుటుంబ సభ్యులను బలంగా ఢీకొట్టాడు.ఈ సంఘటనలో ద్విచక్ర వాహనదారుడు కిరణ్‌తో పాటు, దత్తాత్రేయ గౌడ్ కుటుంబ సభ్యులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే గమనించిన స్థానికులు స్పందించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అత్యవసరంగా సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనస్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యమ కళాకారుల రిలే నిరాహార దీక్షలు

**దీక్షకు ఉద్యమ కళాకారులు సంఘీభావం**



వాస్తవం : వేములవాడ
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కళాకారులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో ఆదివారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హైదరాబాదులోని ప్రొఫెసర్ జయశంకర్ ప్రాంగణం అల్వాల్ లో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష ఉద్యమ కారుల రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు రాజన్న సిరి సిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్య దర్శి మానువాడ లక్ష్మనారాయణ మాట్లాడుతూ... కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి ఆదేశాలమేరకు ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించారు. ఉద్యమ కళాకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజ్ సమాచారాన్ని పంపడానికి ఆహ్వానం
8074124190
9618616110






మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy

## కళ్ళకల్ లక్ష్మ నరసింహ స్వామి

# దేవాలయంలో ప్రత్యేక పూజలు

### సర్పంచ్ నవ్య నాగరాజుగౌడ

వాస్తవం : మనోహరాబాద్





కళ్ళకల్ గ్రామంలో 400 శతాబ్దాల చరిత్ర గల స్వయంభు శ్రీ లక్ష్మనరసింహస్వామి దేవాలయంలో ధనుర్మాస పూజా కార్యక్రమ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామ శివారులో ఉన్న స్వయంభు శ్రీ లక్ష్మనరసింహస్వామి దేవాలయంలో ఆదివారం నిర్వహించిన పూజా కార్యక్రమ వేడుకల్లో సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్,ఉప సర్పంచ్ వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ లు కుటుంబ సమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీ లక్ష్మనరసింహస్వామి ఆలయంలో జరుగుతున్న పూజా కార్యక్రమానికి మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హనుమంతరావు,కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు చిట్కుల మహిపాల్ రెడ్డి,కావేరి వెంకటరెడ్డి లు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ సభ్యులు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు జూపల్లి మల్లారెడ్డి,గ్రామ అధ్యక్షులు జున్నోజి రంగాచారి,ఉపాధ్యక్షులు అమరేందర్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దండు బాలరాజు,ఉపాధ్యక్షులు అజ్జ మౌద్దిన్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎరుకల నరసింహ,నరసింహ చారి,దండు సత్యనారాయణ,నరేందర్ రెడ్డి,గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రియాంక,పార్టీలకు అతీతంగా నాయకులు,యువకులు,గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం గ్రామస్తులంతా పెద్ద సంఖ్యలో దేవాలయ సమీపంలో వనభోజనాల కార్యక్రమాలు నిర్వహించారు.

## తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్,మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ పదవి

# గోనె సాలోమోన్ రాజుకి ఇవ్వాలి

### పాస్టర్స్ క్రిస్టియన్ సంఘాలు

వాస్తవం : అంతర్గాం



పెద్దపల్లి జిల్లాపెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం తెలంగాణ రాష్ట్రంలో ప్రొటెస్టెంట్ క్రిస్టియన్స్‌కు సంబంధించిన సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి వెంటనే పరిష్కరించాలని కోరిన క్రిస్టియన్ సంఘాలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేమంతా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ కోసం ప్రార్థిస్తున్నాము అన్ని విధములుగా సహాయ, సహకారాలు అందిస్తున్నామని 2023 అసెంబ్లీ ఎన్నికలలో మేము కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసినాము.ఇప్పటివరకు క్రైస్తవులకు ఎలాంటి సహాయ, సహకారాలు అందలేదు మా బృందంలో ఒకరైన క్రైస్తవ నాయకులు గోనె సాలోమోను రాజు కి ప్రభుత్వ నామినేటెడ్ క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని అదేవిధంగా వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ఇతర పదవులు కేటాయించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అలాగేగోనే సాలోమోను రాజు గత 1983 నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ నేడు వివిధ హోదాలలో పనిచేశారని, రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల పాస్టర్స్ ఫెలోషిప్ క్రిస్టియన్ సంఘాలు సాలోమోను రాజుకు చైర్మన్ పదవి ఇవ్వాలని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ సంఘంలోని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గం అధ్యక్షులు రెవరెండ్ ఫాదర్ మార్టిన్,లూథర్ పాకాల ఫాస్టర్స్ సాత్విక్, హోసన్న సువార్తికులు, శ్రీనివాస్ కోలా, పాస్టర్ మోజస్ పాస్ట్ సామ్యూల్, క్రిస్టియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ప్రమాద బీమా ఆటో డ్రైవర్ల ఆరోగ్యానికి ధీమా

### ఎల్లారెడ్డిపేట మండల ఆటో డ్రైవర్లకు

### ఆరోగ్య ప్రమాద బీమా కార్డులు

వాస్తవం : ఎల్లారెడ్డిపేట



బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్న,ఆటో యూనియన్ జిల్లా.అధ్యక్షులు బొల్లి రాంమోహన్,ఈ కార్యక్రమంలో జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్,సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హరి,సర్పంచులు అందె శుభాష్, కొండా రమేష్, నరసింహులు,శరవింద్,తిరుపతి నాయక్, తిరుపతి,మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణరావు,మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుల్లపల్లి నరసింహారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంభాల మల్లారెడ్డి,మహిళా అధ్యక్షురాలు అప్సర, ఆటో యూనియన్ మండల అధ్యక్షులు భోగ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రేండ్ల దేవయ్య,మరియు ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి

# పూసల సంఘం ఘన సన్మానం



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీలో నూతనంగా ఏర్పడిన పాలకవర్గానికి ఆదివారం పూసల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులతో పాటు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన కొండ రమేష్‌ను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పాలకవర్గానికి పూసల సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ నాయకులు,గ్రామ పెద్దలు,స్థానికులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



వాస్తవం : తంగళ్ళపల్లి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరసింగం గౌడ్, తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, గ్రామ ప్రథమ పౌరుడు గాధగోనీ సాగర్ గౌడ్, ఉపసర్పంచ్ సందీప్,పాలక వర్గ సభ్యులు,గ్రామ ప్రజలు,కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్యశాలను

# ప్రారంభించిన ఆది శ్రీనివాస్





వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతంగా నెలకొల్పిన కాత్యాయని కంటి వైద్యశాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు .ప్రజల మన్ననలు పొందుతూ ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ఆది శ్రీనివాస్ సూచించారు.

# నిరుపేద కుటుంబానికి వైద్య సాయం

## 4 లక్షల ఎల్ఓసి అందజేత

**వాస్తవం : చిగురుమామిడి**



గత కొంతకాలంగా మూత్ర పిండాల వ్యాధితో బాధ పడుతున్న చిగురుమామిడికి చెందిన చెరుకు వంశీ (18) అనే యువకుడు రెండు కిడ్నీలు పూర్తిగా పని చేయక పోవడం వల్ల కిడ్నీ మార్పిడి చేయాల్సిన అవసరం ఉందని వైద్యులు తెలుపగా తన తల్లి కిడ్నీ ఇవ్వడానికి సద్ధంగా ఉన్నా ఆపరేషన్, వైద్య చికిత్సకు డబ్బులు లేక ఇబ్బందిగా ఉండడంతో ప్రభుత్వ సహాయం కోసం స్థానిక కాంగ్రెస్ నాయకులను కలిశారు.దీంతో స్థానిక నాయకులు చొరవ చూపి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను సంప్రంచారు,మంత్రి సహకారంతో బాధిత కుటుంబానికి వైద్య చికిత్స కోసం 4 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేయగా ఎల్ఓసి పత్రాన్ని ఆదివారం వారికి అందజేశారు.నాలుగు లక్షల ఎల్ఓసి అందజేయడం పట్ల బాధిత కుటుంబ సభ్యుడు చెరుకు రాజు,వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి పొన్నం ప్రభాకర్కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హుస్నాబాద్ ఏఎంసీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి,మాజీ జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్,డిసిసి ప్రధాన కార్యదర్శి చిటమల్ల రవీందర్ తో పాటు బుర్ర శ్రీనివాస్ గౌడ్,పోతర్ల శివాంజనేయులు,సిరవేణి సంపత్,గుజ్జుల రాజు,పెనుకుల సంపత్,బెజ్జంకి జాక్స్ కుమార్,కక్కేర్ల సంపత్ గౌడ్,ముద్రవేణి కుమార్, పొగాకుల శ్రీకాంత్, కాశవేణి ఓదెలు,చకిలం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో అన్ని వార్డులకు పోటీ చేస్తాం

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షలు ప్రభాకర్ గౌడ్**

**వాస్తవం : అందోల్**



త్వరలో జరగబోయే అందోల్ జోగిపేట మున్సిపాలిటీలో గల అన్ని వార్డులలో బిజెపి పోటీ చేస్తుందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షలు సీనియర్ నాయకులు ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. ఆయన తన ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 20 వార్డులలో బిజెపి పోటీ చేస్తుందని ఇప్పటికే పట్టణాలలో బిజెపి హవా కొనసాగుతుందని ముఖ్యంగా యువకులు బిజెపి వైపు మొగ్గు చూపుతున్నారని తప్పకుండా మున్సిపాలిటీలో మెజార్టీ స్థానాలు గెలుపు ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలపై ప్రజలు విసుగు చెందారని బిజెపి ముగ్గు చూపుతున్నారని ఆయన తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మాజీ కౌన్సిలర్ పులుగు గోపాలరావు, జిల్లా నాయకులు రవిశంకర్ ప్రభాస్ కుమార్, గాజుల అనిల్,గాజుల ప్రవీణ్,కడల రాములు,ఆంజనేయులు యాదవ్,సతీష్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### న్యూ ఆఫీస్ పెట్‌లో ఉర్దూ,తెలుగు మీడియాలకు చెందిన

# కళాశాలలను ఏర్పాటు చేయాలి

**ఎండి సాజిద్ అలీ**

**వాస్తవం : శేర్లింగంపల్లి**



శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలని న్యూ హాఫీస్పేట్ మినీ ఖైరతాబాద్ నియోజకవర్గం లాగా అత్యధిక జనాభా పరంగా చూస్తే అన్ని వర్గాలకు చెందిన ప్రజలు ఇక్కడ నివాసముంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ సాజిద్ అలీ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మీడియా మిత్రులతో మాట్లాడుతూ. ..ఇక్కడ ముస్లిం మైనారిటీలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, వేల సంఖ్యలో చదువుకుంటూ పై చదువులకు ఇతర ప్రాంతాలకు వెళ్లలేక చదువును ఆపేసిన పరిస్థితులు కనిపిస్తున్నాయని వారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలన భేష్గా కొనసాగుతోందని మైనారిటీస్ అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ అంటేనే మైనారిటీల ప్రజలు అనే నాటి నుండి నేటి వరకు కొనసాగుతూ వస్తున్న ఆచారం నిజంగానే ఉంద న్నారు.అలాగే హిందూ సోదరులు కూడా వేల కుటుంబాలు ఇక్కడ నివాసం ఉంటు న్న వారి పిల్లలు సైతం పదవ తరగతి పాస్ అవగానే పై చదువులకు చదవలేక అక్కడే పులిస్టాప్ పెట్టుకోవాల్సిన పరిస్థితి చాలా మందిలో కనిపిస్తుందని వీరిద్దరిని ఉద్దేశించి ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం న్యూ ఆఫీస్ పెట్ ప్రాంతంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేసినట్లయితే అన్ని వర్గాలకు చెందిన ఉర్దూ,తెలుగు మీడియంలో చెందిన విద్యార్థులు ఇక్కడ చదువును కొనసాగిస్తారని వారందరి తరపున తాను ఏళ్ల తరబడి ఇదే పార్టీలో వివిధ పదవులను తీసు కుంటూ ఒకే పార్టీని నమ్మి ఉండీ తనకు కలిసిన అనేక కుటుంబాలకు చెందిన తన వారే కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఈ విషయాలను గత కొన్ని సంవత్సరాలుగా కళాశాల నేర్పాట్లు చేసే విషయమై గతంలో గడి చిన విఆర్ఎస్ ప్రభుత్వంను సైతం కళా శాలను ఏర్పాటు చేయాలని పలు దఫాలుగా ఆర్జీలను పెట్టుకున్న సందర్భాలను వారు గుర్తు చేశారు.ఏదేమైనాప్పటికీ ఇప్పటికైనా ఈ ప్రభుత్వంలో ఉర్దూ తెలుగు మీడియం సంబంధించిన కళా శాలను వీలైనంత త్వరలో ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని పదే పార్టీలో ఉంటున్నప్పటికీ పత్రిక ముఖంగా తెలి యజేసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు.

## ఫిట్ ఇండియా మిషన్‌లో సైకిల్ ర్యాలీ




**వాస్తవం : సిరిసిల్ల**

డైరెక్టర్ స్వచ్ఛభారత్ మిషన్,పి ఆర్ అండ్ ఆర్ డి డైరెక్టర్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్ అనుమతితో ఫిట్ ఇండియా మిషన్ లో భాగంగా ఆదివారం సైకిల్ ర్యాలీ ప్రోగ్రామ్ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో సిరిసిల్లలో నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఎ రాందాస్ పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు.ఇందులో ముఖ్యంగా వివిధ పాఠశాలల,కళాశాలల బాలబాలికలు,డిప్యూటీ తాసిల్దార్ భాస్కర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు సురేష్,వాలీబాల్ అకాడమీ కోచ్ లు,ఖేలో ఇండియా సెంటర్ అకాడమీ కోచ్‌లు,మినీ స్టేడియం సిబ్బంది పాల్గొన్నారు .

## నిరుపేద కుటుంబానికి బియ్యం వితరణ



**వాస్తవం : తంగళ్ళపల్లి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన గుజ్జుల బాలమల్లు గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబాన్ని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు పూర్మాని రాజశేఖర్ రెడ్డి పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఆపద సమయంలో కుటుంబానికి అండగా నిలిచి మనోధైర్యాన్ని నింపిన సర్పంచ్ శేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు, గ్రామస్తులు..కార్యక్రమంలో వార్డు మెంబర్లు మోతే మహేష్ యాదవ్,సజ్జన ప్రశాంత్,పసుపుల ప్రవీణ్,గోడిసేలా నవీన్,బిఆర్ఎస్ నాయకులు సత్తు రామ్ రెడ్డి,కర్నే బాలయ్య, గుడిసెల బాబు,గోడిసెల రాజు,ఉన్నారు.

## బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎర్ర శేఖర్



**వాస్తవం : మనోహరాబాద్**

గౌతోజీగూడ గ్రామంలో 304 బూత్ కమిటీ అధ్యక్షులుగా ఎర్ర శేఖరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి మాజీ మండల అధ్యక్షులు కమ్మరి నరేంద్ర చారి తెలిపారు.భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆదేశాల మేరకు ఆదివారం బిజెపి మాజీ మండల అధ్యక్షులు కమ్మరి నరేంద్ర చారి,జిల్లా నాయకులు జక్కిడి నరేందర్ రెడ్డి లు మనోహరాబాద్ మండలంలోని గౌతోజిగూడ గ్రామంలో 304 బూత్ నూతన కమిటీ ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా స్థానిక బిజెపి నాయకులతో ముఖ్య సమావేశం నిర్వహించి బూత్ అధ్యక్షులుగా ఎర్ర శేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి అనునిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతూ,పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తూరి మల్లేష్, సత్యం,నాగరాజు,అనిల్ కుమార్,స్వామి,చుక్క సత్యం, సురేష్,యెర్రసురేష్,సాత్విక్,భరత్,రాజు,కళ్యాణ్,మసుల నాగరాజు,కృష్ణ,జశ్వంత్,వంశీ,భానుప్రసాద్,ప్రేమ్ కుమార్,రాజు,విష్ణు పాల్గొన్నారు..

# ఎర్రవల్లిలోని కెసిఆర్ ఫాంహౌజ్ వద్ద కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన

**డిసిసి అధ్యక్షురాలు అంక్షరెడ్డి ఆధ్వర్యంలో ధర్నా**

**ముంపు బాధితులకు ఇచ్చిన హామీలు అసెంబ్లీలో నిలదీసి సాధించాలని డిమాండ్**

**గజ్వేల్ ఎమ్మెల్యేగా సమస్యల పరిష్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉండాలని నినాదాలు**

**ప్రతిపక్షనేతగా సకల వసతులు పొందుతున్న కెసిఆర్ రాజీనామా చేయాలని డిమాండ్**

వాస్తవం, గజ్వేల్ ఆర్ సి :

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని ఎర్రవల్లి కెసిఆర్ ఫాంహౌజ్ వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం మెరుపు ధర్నాకు దిగడంతో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. డిసిసి అధ్యక్షులు తూంకుంట అంక్షరెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో వందలాదిగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఒక్కసారిగా పోలీసుల కన్నుగప్పి ఎర్రవల్లి కేసీఆర్ ఫాంహౌజ్ వద్దకు చేరుకున్నారు. అనంతరం గేటు ముందు ఎర్ర తివాచి పరిచి పూలు చల్లుతూ కెసిఆర్ బయటకు రావాలని డిమాండ్ చేశారు. గజ్వేల్ సమస్యల పరిష్కారం కోసం కేసీఆర్ అసెంబ్లీకి వెళ్లాలని, సర్వం కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, గజ్వేల్ ఎమ్మెల్యేగా ఇక్కడి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని డిమాండ్ చేస్తూ రెండు గంటలకు పైగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ క్రమంలో ఫాంహౌజ్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పెద్ద ఎత్తున పోలీసులు మోహరించారు. కెసిఆర్ వద్దకు వెళ్లి వినతి పత్రం అందిస్తామని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేసినప్పటికీ పోలీసులు అంగీకరించకపోవడంతో వారిమధ్య తీవ్రవాగ్వాదం చోటుచేసుకుంది. కెసిఆర్ నుండి అనుమతి లేనిదే కాంగ్రెస్ నేతలను లోనికి అనుమతించేది లేదని పోలీసులు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆందోళన తీవ్ర రూపం దాల్చుతుండడంతో గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి సమయస్ఫూర్తితో వ్యవహరిస్తూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులను శాంతింపజేశారు. అయితే గజ్వేల్ ఎమ్మెల్యేగా కేసీఆర్ ప్రజల సొమ్మును వేతనం, ఇతర సదుపాయాలు పొందడం సిగ్గుచేటని డిసిసి అధ్యక్షులు అంక్షరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడి ప్రజల సమస్యలు పరిష్కరించని పక్షంలో ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, విజయ మోహన్, నాచగిరి ఆలయ కమిటీ చైర్మన్ రవీందర్ గుప్త, వైస్ చైర్మన్లు సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్త, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# సమానత్వ సాధనే అంతిమ విజయం

వాస్తవం : గంభీరావుపేట

గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం రోజున జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,సామాజిక సమానత్వం,రాజకీయ సమానత్వం, భూమి సమానత్వం,వ్యాపార సమానత్వం ఈ దేశంలో అన్ని రంగాలలో సమానత్వం కావాలి అంటే రాజకీయ సమానత్వం రావాలి. మేధావులు, డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, ప్రొఫెసర్ లు ఉపాధ్యాయ బృందం కష్టించి పని చేసి రాజ్యాంగ పరమైన హక్కులు సాధిస్తే తప్ప రాజకీయ సమానత్వం రాదు. రాజకీయ సమానత్వం రాకపోతే సామాజిక సమానత్వం బహుదూరంలో ఉంటది.రాజకీయసమానత్వం కోసం మనందరం శ్రమించాలని,జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఒక ప్రకటనలో కోరారు.



## మనోహరాబాద్

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్



వాస్తవం : మనోహరాబాద్

మండల కేంద్రమైన మనోహరాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆదివారం పిహెచ్సి సిబ్బంది ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని పరిసర ప్రాంతాలలో పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తాచెదారాన్ని పూర్తిగా శుభ్రం చేసి మొక్కలని నాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మనోహరాబాద్ గ్రామ సర్పంచ్ చీరల అనుష భాస్కర్ యాదవ్ లు హాజరై మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా ప్రతిరోజు వాటికి నీరు పోస్తూ మొక్కలను సంరక్షించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డు సభ్యులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

**ఊరు నుండి కోతులను బయటికిపంపడానికి**


# విచిత్ర వేషధారణలో పాలక మండలి

వాస్తవం : అంతర్గాం

పెద్దపల్లి జిల్లా/గ్రామాల నుండి కోతులను బయటకు పంపడానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి-గ్రామ ప్రజలుపెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం ఎక్లాస్ పూర్ గ్రామ పంచాయతీ పాలకమండలి,గ్రామ ప్రజలు, యువత అందరు కలిసి గ్రామం నుండి కోతులను బయటకు పంపడానికి ఎలుగుబంటి,విచిత్ర వేషధారణతో గ్రామం నుండి కోతులను బయటికి పంపడానికి ఓ ప్రయత్నం చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కోతులు ఊరు నుండి బయటకి పోతున్నాయి కానీ ఎప్పటికీ కోతులు రాకుండా చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అధికారులు దృష్టి పెట్టి ప్రత్యేక బడ్జెట్ కేటాయించి గ్రామాలలో కోతులను బయటికి పోయే విధంగా చేయాలని పాలకమండలి ప్రజలు కోరుతున్నారు. కోతుల వలన రోజువారి పనులుచేసుకోలేకపోతున్నారు. పిల్లలపైన వృద్ధుల పైన పడి కొరుకుతున్నాయి తీవ్రమైన భయాందోళనకు ప్రజలు గురి అవుతున్నారు. పంట



పొలాలు, మొక్క జొన్న, కూరగాయలు చిక్కుడుకాయలు, పండ్ల చెట్లు, ఏమున్నా కోతులు ఎగబడి తింటూ ఒక్కటి కూడా లేకుండా చేస్తున్నాయి గందరగోళం చిందరవందర నిత్యం కళ్ళముందే కోతులు ధ్వంసం చేస్తున్నాయి రైతులు ఏం చేయాలో అర్థం కాక ఆందోళన చెందుతున్నారు అన్నిటిని దృష్టిలో పెట్టుకొని కొత్తగా వచ్చిన పాలకమండలి ప్రజలు యువత కలిసి ఓ ప్రయత్నం చేయడం జరిగింది.ప్రస్తుతం పారిపోతున్నాయి కానీ శ్వాసితమైన పరిష్కార మార్గం ప్రభుత్వం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, యువత, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలతో ప్రజల కోసం బిఆర్ఎస్

### సీతారాం ధూళిపాళ

వాస్తవం : రాజేంద్రనగర్

ప్రజలతో మమేకమౌతూ ప్రజా సమస్యల పరిష్కారమే బిఆర్ఎస్ ఎజెండా అని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. ఆదివారం మణికొండ పరిధిలోని చింతచెట్టు బట్లర్ పై సర్కిల్ పరిసర ప్రాంతాలలో నెలకొన్న సమస్యలపై స్థానికులతో ఆయన చర్చించారు. మణికొండ, నెక్నాంపూర్ డివిజన్ల బిఆర్ఎస్ నాయకులు మీ సమస్య-మా బాధ్యత, ప్రజలతో ప్రజల కోసం అనే నినాదాలతో డివిజన్లో పర్యటించారు. బ్యానర్లు, ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి ప్రజలతో మాటామంతి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ... ప్రధానంగా దోమల బెడద తీవ్రంగా ఉందని అన్నారు. ఆనందా హొమ్స్ వారి వాహనాలు రాత్రి పగలు తేడా లేకుండా చేస్తున్న రాకపోకల కారణంగా రహదారులు ధ్వంసం అవుతున్నాయని తెలిపారు. దుమ్ము ధూళి తో వాయు కాలుష్యం ఏర్పడి స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. మెడ్




ప్లస్ ఆధ్వర్యంలో రహదారి పక్కన ఎలాంటి గుర్తింపు లేని డాక్టర్లు టెక్నీషియన్లతో హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నారని స్థానికులు తెలియజేశారన్నారు. అధికారులు వెంటనే స్పందించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా మా పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్ర నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు, శ్రీకాంత్, కిరణ్, జయరాం, శ్రీధర్, మహమ్మద్ ఆరిఫ్, సుమనలిని, దేవి ప్రియ వెంకట రాం, బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**-సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్-**



**వాస్తవం: మందమర్రి జనవరి 4:**

పట్టణంలో ఈనెల 17 18 తేదీలలో నిర్వహించనున్న సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) 17 వ రాష్ట్ర మహాసభలను విజయ వంతం చేయాలని యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ఎస్ నాగరాజు గోపాల్ కోరారు. పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాసభలో కూడా ప్రజలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిలు పేరుకు పోవడంతో కార్మికులకు ఇవ్వాల్సిన డిఏ అధికారులకు పిఆర్సి ఇవ్వడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధానాల మూలంగా సంస్థ క్రమేణా ఆర్థిక సంక్షోభంలోకి నెట్టపడే ప్రమాదం ఉందన్నారు. సింగరేణి నిధులని వాడుకుంటున్న ప్రభుత్వాలు సంస్థకు రావాల్సిన బకాయిలు వెంటనే ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికల్లోను సింగరేణి కార్మికులకు సొంతింటి కల, పెర్క్స్ మీద ఐటి మాఫీ, మారుపేర్ల సమస్య, విజిలెన్స్ పెండింగ్ కేసుల సమస్యను పరిష్కరిస్తామని చెప్పి గెలిచాక పట్టించుకోవడంలేదని ఆయన మండిపడ్డారు. గుర్తింపు సంఘం కాల పరిమితి ముగిసిందని యాజమాన్యం అన్ని యూనియన్ల ను సమానంగా చూడాలని, మస్టర్లు పడి పైన తిరిగే నాయకులపై చర్యలు తీసుకోవాలన్నారు. 150 మస్టర్లు లేకుంటే ఇంక్రిమెంట్లు కోత, డిస్మిస్ లెటర్లు ఇవ్వడం వంటివి జరుగుతున్నా గుర్తింపు సంఘం నాయకుల మౌనంగా ఉంటున్నారని తీవ్రంగా విరుచుకుపడ్డారు. లేబర్ కోడుల అమలును వ్యతిరేకిస్తూ, బొగ్గు రంగం పట్ల ప్రభుత్వ యాజమాన్య విధానాలకు నిరసనగా ఫిబ్రవరిలో జరిగే సమ్మెలో కార్మికులందరూ స్వచ్ఛందంగా పాల్గొని సమ్మె హక్కును తెలియజేయాలన్నారు. యూనియన్ లో పని చేసేందుకు యువ కార్మికులు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారని, యువ కార్మికుల నూతన ఉత్సాహంతో సంస్థను కాపాడుకునేందుకు, కార్మిక సమస్యల పరిష్కారానికి ఈ మహా సభల్లో సరికొత్త పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు లింగాల సత్యనారాయణ, జడల ప్రవీణ్, దెబ్బటి శ్రీనివాస్, ఆర్గనైజర్లు చైతన్య రెడ్డి, లింగాల రమేష్, పిట్ సెక్రటరీలు నాగవల్లి శ్రీధర్, బుద్ధ సురేష్ భేతి భరత్, బద్రి ఆదర్శ్, ఆర్ శ్రీనివాస్, జుట్టు అజయ్, దుర్గం రాంబాబు లు పాల్గొన్నారు.

# శివాలయం టెంపుల్‌లో ప్రత్యేక అభిషేకం,అన్నదానం

**గోంగుపల్లి శ్రీపాల్ ఆధ్వర్యంలో తంగడపల్లి శివాలయంలో విశేష అభిషేకం,భక్తులకు బిక్ష అన్నదానం**

వాస్తవం : చేవెళ్ల

తంగడపల్లి గ్రామంలోని ప్రసిద్ధ శివాలయంలో (ఆదివారం) భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. జర్నలిస్ట్ గుంగుపల్లి శ్రీపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు అత్యంత భక్తి భావంతో జరిగాయి. ఈ సందర్భంగా శివాలయంలో స్వామివారికి విశేష అభిషేకం నిర్వహించగా, ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ బిక్ష ఏర్పాటు చేశారు. అలాగే గ్రామ యువతను దృష్టిలో ఉంచుకుని అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో భక్తి భావనతో పాటు సేవా దృక్పథం మరింత బలపడుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామంలో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు గుంగుపల్లి శ్రీపాల్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఇలాంటి ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ముందుండడం నా బాధ్యత. భగవంతుడి ఆశీస్సులతో భవిష్యత్తులో కూడా మరిన్ని అభిషేకాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తాను. గ్రామంలో ఆధ్యాత్మికతతో పాటు మాన





వత్వం పెరగాలన్నదే నా లక్ష్యం" అని అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజల సమిష్టి సహకారంతో ఈ కార్యక్రమంలో గ్రామ చిన్నలు గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఏఐటియుసి ఆధ్వర్యంలో లేబర్ కార్డుల పంపిణీ

వాస్తవం : రాజేంద్రనగర్

ఏఐటీయూసీ, తెలంగాణ రాష్ట్ర బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాజేంద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో లేబర్ కార్డులు, ఈ శ్రమ కార్డుల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, మాజీ కార్యదర్శి పుస్తకాల నర్సింగ్ రావు, బిఓసి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్ హాజరయ్యారు. సిపిఐ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి కన్యగారి నరసింహారెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ... రాజేంద్రనగర్ మండలంలో భవన నిర్మాణ కార్మికులు, లేబర్ అడ్డాలో కార్మికులు లేబర్ కార్డు లేకుండా పనిచేస్తున్నారన్నారు. భవన నిర్మాణ కార్మికులు అందరూ లేబర్ కార్డు తీసుకోవాలని సూచించారు. కార్డులు తీసుకోవడం వల్ల కార్మికులకు ఎలాంటి లబ్ధి చేకూరుతుందో వివరించారు. ఈ కార్డుల ద్వారా కార్మికులకు గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. చింతల్ మెట్, రాజేంద్రనగర్, హైదర్గూడా, బుద్వేల్ అడ్డాలలోని కార్మికులకు బిఓసి తరపున లేబర్ కార్డులు అందజేశామన్నారు. అంతేకాకుండా జనవరి 18న ఖమ్మంలో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.ఆనంద్ గౌడ్, షేక్ షఫీ, జే.సదానంద గౌడ్, సయ్యద్ కాజా, సి.హెచ్.నర్సిరెడ్డి, సాబీర్, జి. సత్యం, భవన



నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలిగా డెల్సీ రోడ్రిగ్స్

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా సైన్యం బంధించడంతో తాత్కాలిక అధ్యక్షురాలిగా ఆ దేశ ప్రస్తుత ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్ నియమితులయ్యారు. రోడ్రిగ్స్‌ను తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమిస్తున్నట్లు ఆ దేశ సుప్రీంకోర్టు ప్రకటించింది. అమెరికా సైన్యం వెనెజువెలా రాజధాని కారకాస్‌పై మెరుపుదాడి చేసి.. ఆ దేశాధ్యక్షుడు నికొలస్ మదురోను, ఆయన భార్యను తీసుకెళ్లింది. దాంతో పరిపాలనా కొనసాగింపు, దేశ రక్షణను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. లిగా సోషలిస్ట్ పార్టీ వ్యవస్థాపకుడు, వామపక్ష గెరిల్లా నాయకుడు జార్జ్ ఆంటోనియో కుమార్తె అయిన డెల్సీ రోడ్రిగ్స్ 1969లో కారకాస్‌లో జన్మించారు. మదురో ప్రభుత్వంలో ఆమె కమ్యూనికేషన్, విదేశాంగ మంత్రిగా విధులు నిర్వర్తించారు. 2018లో ఉపాధ్యక్షురాలిగా నియమితులయ్యారు. ఉపాధ్యక్షురాలి స్థానంతో పాటు ఆర్థిక, చమురు మంత్రిత్వ శాఖల మంత్రిగా కొనసాగారు. వెనెజువెలాలోని చమురు కోసం ట్రంప్ సుంకాలు విధించిన వేళ ఆ దేశాన్ని ద్రవ్యోల్బణం నుంచి బయటపడేయడంలో డెల్సీ కీలకపాత్ర పోషించారు. మదురోకు విశ్వసనీయురాలిగా ఆమె పేరు తెచ్చుకున్నారు.



56 ఏళ్ల డెల్సీ రోడ్రిగ్స్‌కు అమెరికా అధ్యక్షుడు సైతం మద్దతిస్తున్నట్లు తెలిసింది. వెనెజువెలాను మళ్లీ గొప్పగా మార్చడానికి ఏం అవసరమో.. ఆ పనులను చేయడానికి డెల్సీ రోడ్రిగ్స్ సానుకూలంగా ఉందని పేర్కొన్నారు. సరైన పరివర్తన వచ్చే వరకు వెనెజువెలా అమెరికా పిడికిటే ఉంటుందని స్పష్టం చేశారు.

# పొన్నారం వాసుల తాగునీటి కష్టాలు తీర్చిన సర్పంచ్





**వాస్తవం:మందమర్రి జనవరి 4:**
మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీలో గత ఆరు నెలలుగా నెలకొన్న తాగునీటి సమస్యను గ్రామ సర్పంచ్ పెంచాల మధు పరిష్కరించారు. గ్రామానికి సరఫరా అయ్యే తాగునీటి బోర్ వెల్ మోటార్ చెడిపోయి తాగునీటి సరఫరా నిలిచిపోయిందని ఇటీవల జరిగిన ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామస్తులు తెలుపడంతో సర్పంచిగా గెలిస్తే నెల రోజుల లోపు తాగునీటి సమస్య పరిష్కారిస్తానని మాట ఇచ్చాడు. ఇచ్చిన మాటకు కట్టుబడి తాగు నీటి బోర్ వెల్‌కు నూతన మోటార్ ను ఆదివారం ఏర్పాటు చేశారు. తాగునీటి సరఫరా ఇబ్బందులు తీరడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తు సర్పంచ్ ను అభినందించారు.పొన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాలను ఇటీవల సర్పంచ్ మధు సందర్శించగా విద్యార్థులు పాఠశాలలో మైదానాన్ని చదును చేయాలని కోరగా మైదానం అభివృద్ధికి హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి కట్టుబడి ఆదివారం పాఠశాల మైదానం చదును పనులు చేపట్టారు. మైదానం చదును పనులు చేపట్టిన సర్పంచ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో అవసరమైన పుస్తకాలు

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**వాస్తవం : మంచిర్యాల**
గ్రంథాలయాల్లో పాఠకులకు, ఉద్యోగార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి గ్రంథాలయంలో కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యా రంగం, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. జిల్లాలోని గ్రంథాలయాలలో పాఠకులకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, సామాగ్రి సమకూర్చడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టి అనేక మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తుందని తెలిపారు. జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, పాఠకులకు, అభ్యర్థులకు అవసరమైన త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# కేసీఆర్ నాయకత్వంలో మరో జలపోరాటం

- కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఎంతనో కూడా రేవంత్‌కు అవగాహన లేదు
- వీళ్లు తెలంగాణ నీటి హక్కులను కాపాడుతరా..?
- కృష్ణా జలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతాం
- మాజీ మంత్రి హరీశ్‌రావు వెల్లడి



**మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు : జగ్గారెడ్డి**



**హైదరాబాద్ :** అసెంబ్లీలో తాము పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇస్తే.. వాళ్ల బండారం బయటపడుతుందనే తమకు అవకాశం ఇవ్వలేదని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. అయినా తాము ఊరుకునేది లేదని, కృష్ణా జలాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులపై తెలంగాణ భవన్‌లో ఆదివారం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన హరీశ్ రావు.. కేసీఆర్ నాయకత్వంలో మరో జలపోరాటానికి శ్రీకారం చుడుతామని చెప్పారు. 'అసెంబ్లీలో మేం పీపీటీ ఇస్తే, కాంగ్రెస్ బండారం బయట పడిపోతుందని భయపడి మాకు ఆ అవకాశం ఇవ్వలేదు. అయినా మేం ఊరుకోం.. కృష్ణా జలాల్లో కాంగ్రెస్ చేస్తున్న అన్యాయాన్ని ప్రజా క్షేత్రంలో ఎండగడతాం. కేసీఆర్ నాయకత్వంలో మరో జల పోరాటానికి శ్రీకారం చుడతాం' అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి కాంగ్రెస్ పాలనలోనే కృష్ణా జలాల్లో అతి తక్కువ నీటి వినియోగం జరిగిందని అన్నారు.అసలు కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా ఎంతనో కూడా అవగాహన లేని వీళ్లు నీటి హక్కులను కాపాడుతరా..? అని ఎద్దేవా చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై రేవంత్ రెడ్డి అబద్ధాలను సాక్ష్యాలతో సహా ఎండగట్టారు. ఎస్ఎల్‌బీసీపై ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఉద్దెర మాటలు మాట్లాడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు.

**మళ్లీ తెలంగాణ సెంటిమెంట్ రెచ్చగొడుతున్న బీఆర్ఎస్ నేతలు : జగ్గారెడ్డి**

ఆంధ్రప్రదేశ్ నీళ్ల దోపిడి చేస్తుందంటూ మళ్లీ తెలంగాణ సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలపై పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి మండిపడ్డారు. ఆదివారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తూర్పు జగ్గారెడ్డి మాట్లాడుతూ నీళ్ల వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించిన తర్వాతే తెలంగాణకు నీళ్లు వచ్చినట్లు మాజీ మంత్రి హరీశ్ రావు మాట్లాడారంటూ వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం వల్లే తెలంగాణ ప్రజలు నీళ్లు తాగుతున్నారని ప్రచారం చేశారని బీఆర్ఎస్ అగ్రనేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మీ పాలనలో అసలు ఎన్ని ప్రాజెక్టులు నిర్మించారంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. కృష్ణా జలాలపై సీఎం రేవంత్, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వాస్తవాలు మాట్లాడారని పేర్కొన్నారు. మాజీ ప్రధాని నెహ్రూ హయాంలో నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు నిర్మాణం జరిగిందని జగ్గారెడ్డి గుర్తు చేశారు. ఇక సింగూరు, మంజీరా డ్యామ్‌లు సైతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిర్మించారని వివరించారు.హైదరాబాద్ మహానగర ప్రజలకు సింగూరు, మంజీరా డ్యామ్‌ల ద్వారా తాగు నీరు అందుతుందని జగ్గారెడ్డి తెలిపారు. సింగూరు, మంజీరా డ్యామ్ నీళ్లు తాగలేదని చెప్పగల రా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. 2014లో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులు పూర్తి చేయాలని.. నాటి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సంపత్ కోరితే వారిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. కృష్ణా నదిపై పెండింగ్ ప్రాజెక్టులు నిర్మించాలని ఈ పదేళ్లలో మీకు గుర్తు రాలేదా? అని ప్రశ్నించారు.



# కనీవినీ ఎరగని రీతిలో మహా జాతర

**ఘనంగా సమ్మక్క జాతర నిర్వహణ ఏర్పాట్లు**

**మేడారం పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు**

**యుద్ధ ప్రాతిపదికన ఆలయ పునరుద్ధరణ పనులు**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**

**మేడారం మహా జాతర పరిసరాలను జోన్స్, సెక్టార్స్ వారిగా ఏర్పాటు చేసుకొని పారిశుద్ధ్య పనులను చేపట్టాలని, పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులైన, కాంట్రాక్టర్లైన కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ లతో కలిసి ఆలయ ప్రాంగణ ల్యాండ్ స్కేపింగ్ పనులను, ప్రధాన ఆర్చి నిర్మాణ పనులు, హరిత హెూటల్ జంక్షన్ సుందరీకరణ, రహదారి నిర్మాణ పనులను, జంపన్న వాగు స్నాన ఘట్టాలను, లెవెలింగ్ పనులను , నీటి నిల్వ కోసం ఏర్పాటు చేస్తున్న ఆనకట్టల నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించారు.**




**వాస్తవం:మేడారం, జనవరి 4:** మేడారం మహా జాతర పరిసరాలను జోన్స్, సెక్టార్స్ వారిగా ఏర్పాటు చేసుకొని పారిశుద్ధ్య పనులను చేపట్టాలని, పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే అధికారులైన, కాంట్రాక్టర్లైన కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మంత్రి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్‌లతో కలిసి ఆలయ ప్రాంగణ ల్యాండ్ స్కేపింగ్ పనులను, ప్రధాన ఆర్చి నిర్మాణ పనులు, హరిత హెూటల్ జంక్షన్ సుందరీకరణ, రహదారి నిర్మాణ పనులను, జంపన్న వాగు స్నాన ఘట్టాలను, లెవెలింగ్ పనులను , నీటి నిల్వ కోసం ఏర్పాటు చేస్తున్న ఆనకట్టల నిర్మాణ పనులను ఆదివారం పరిశీలించారు. జంపన్న వాగు వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి బ్యాంబు చికెన్ క్యాంటీన్‌ను మంత్రి ప్రారంభించారు. అనంతరం మంత్రులు ఎంపి బలరాం నాయక్‌తో కలిసి మేడారంలోని హరిత హెూటల్‌లో బంధిత శాఖల ఉన్నత స్థాయి అధికారులతో , గుత్తేదారులతో మేడారం జాతర అభివృద్ధి పనుల పురోగతి పై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... ఆలయ ప్రాకారం పిటి బీమ్స్ అమరిక పనులను, గద్దెల రాతి స్తంభాలపై బ్రాకెట్ లను త్వరిత గతిన ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణ జాతర సివిల్ వర్క్స్, క్యూ లైన్స్ షెడ్స్ నిర్మాణం మొత్తం జనవరి 12వ తేది వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. నూతనంగా నిర్మించిన రహదారులకు ఇరువైపులా సైడ్ బర్మలను ఏర్పాటు చేయాలని పబ్లిక్ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి చూస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మేడారం జాతర చుట్టూ ప్రక్కల ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య రాకుండా బోర్ వెల్స్ చేతి పంపులు ఏర్పాటు చేయాలని, మేడారం ప్రాంతం సంక్రాంతి పండుగ ముందు నుంచి జనవరి 31 వరకు విద్యుత్ కాంతుల వెలుగులతో భక్తులకు కనిపించాలని వాటికోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబధిత అధికారులకు సూచించారు. అనంతరం మంత్రి పొంగులేటి పాత్రికేయులతో మాటాడుతూ...దేశ చరిత్రలోనే కాదు ప్రపంచ చరిత్రలో గిరిజనులు సాంప్రదాయ బద్ధంగా, కోట్లాదిమంది గిరిజనేతరులు ఆరాధ్య దైవంగా పూజించే సమ్మక్క సారలమ్మ ఆలయ పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు.

### గడువులోగా ఆలయ పునరుద్ధరణ పనులు

ఈనెల 20వ తేదీలోగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకరోజు ముందే ఇక్కడికి వచ్చి రాత్రి బస చేసి తెల్లవారి ఉదయం ఆలయ పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా ప్రారంభించుకునే కార్యక్రమం చేపట్టబోతున్నాం అని తెలిపారు. సమ్మక్క సారలమ్మ భక్తులు సంతోషపడే విధంగా శుభవార్తగా ఈ విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం జాతరను పురస్కరించుకొని ప్రతి జాతరకు వచ్చే దాని కంటే కూడా తెలంగాణ రాష్ట్రంతో పాటు దేశంలోని రాష్ట్రాలకు చెందిన కోట్లాదిమంది భక్తులు సమ్మక్క సారలమ్మ జాతరకు విచస్తున్నారని, దానికి తగ్గట్టుగా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సమ్మక్క సారలమ్మ జాతరలో మౌలిక వసతులతో పాటు అన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారని పేర్కొన్నారు. మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఇక్కడే ఉండి పునరుద్ధరణ పనులను పర్యవేక్షస్తున్నారని పేర్కొన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు అనుకున్న సమయానికి పూర్తి చేసే విధంగా కృషి చేస్తున్నారు. అమ్మవార్ల దయతో ఆలయ పునరుద్ధరణ పనుల కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఛాలెంజ్ గా తీసుకొని చేపట్టిందని, తక్కువ సమయంలో రాతితో 200 సంవత్సరాల వరకు చెక్కుచెదరకుండా ఉండే విధంగా ఆలయ పునరుద్ధరణ పనులు చేపట్టాం అని స్పష్టం చేశారు. ఆలయ పునరుద్ధరణ పనులు ప్రారంభించుకున్నది మొదలు కుని అధికారులు, మంత్రులు, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. ఆలయ పునరుద్ధరణ పనులు వేగవంతంగా సాగే విధంగా సహకరిస్తున్న, సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్న అని అన్నారు. కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా , మహబూబాబాద్ ఎస్పీ శబరిష్, భూపాలపల్లి ఎస్పీ శిరీషెట్టి సంకీర్త్, ఏఎస్పీ మనన్ భట్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) సి హెచ్ మహేందర్ జి, (స్థానిక సంస్థలు) సంపత్ రావు, ఓఎస్ డి శివ ఉపాధ్యాయ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ అండ్ బి ఈ ఎన్ సి, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షడు సిద్ధబోయిన జగ్గారావు, జిల్లా అధికారులు, ఆర్కిటెక్చర్, గుత్తేదారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రిడిటేషన్‌పై వెంటనే దృష్టి నిలపాలి

**డా. జితేందర్ రావు తనుగుల**



**తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ అధ్యక్షులు,సీనియర్ జర్నలిస్టు అండ్ సీనియర్ కరస్పాండెంట్, ద సౌత్ ఇండియా టైమ్స్**

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కేవలం గుర్తింపు కార్డు కాదు.. అది ప్రజాస్వామ్య సమాజంలో జర్నలిస్టులు పోషించే కీలక పాత్రకు అధికారిక గుర్తింపు. తెలంగాణలో ప్రస్తుతం అమలులో ఉన్న అక్రిడిటేషన్ వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా పనిచేసే జర్నలిస్టుల కోసం తీవ్ర ఆందోళనగా మారింది. ఆలస్యాలు, పారదర్శకత లోపం, స్పష్టమైన విధాన రూపకల్పనల లేమి వృత్తిపరమైన మరియు నైతిక సవాళ్లను సృష్టిస్తున్నాయి. వందలాది జర్నలిస్టులుప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు, జిల్లా కార్యాలయాలు, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, చిన్న ప్రచురణల్లో పనిచేసే వారు అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం, రెన్యూవల్ ఆలస్యాల వల్ల ప్రతిబంధకాలను ఎదుర్కొంటున్నారు. వృత్తిపరమైన ప్రమాణాలను అందుకున్న నిజాయితీతో పనిచేసే జర్నలిస్టులను కూడా ప్రాసెస్ లోపలే విరమించడం జరుగుతోంది.

### ప్రస్తుత అక్రిడిటేషన్ వ్యవస్థలో ప్రధాన సమస్యలు

అక్రిడిటేషన్ రెన్యూవల్ మరియు కొత్త దరఖాస్తులు దీర్ఘకాలంగా నిలిచిపోవడం జర్నలిస్టులకి, వారి వృత్తి గుర్తింపు మరియు సమాచార ప్రాప్యతకు పెద్ద ఇబ్బందిని సృష్టిస్తోంది. అర్హతలు, వెరిఫికేషన్ ప్రక్రియలు, తిరస్కరణ కారణాలు స్పష్టంగా ఇవ్వబడే ప్రజలకు అందుబాటులో ఉన్న మార్గదర్శకాలు లేవు, దీని వల్ల జర్నలిస్టులలో మిశ్రమ భావన మరియు నమ్మక లోపం ఏర్పడుతోంది. జిల్లా, మండల, గ్రామీణ జర్నలిస్టులుగ్రామీణ సమాచారం సేకరణలో వెన్నుపంజరయసముచిత గుర్తింపు పొందకపోవడం సాధారణం. వారు స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే ముఖ్య బాధ్యత వహిస్తారు. డిజిటల్ మరియు వెబ్ జర్నలిస్టులు, ఆధునిక జర్నలిజం భాగమని పరిగణిస్తే, ప్రస్తుత అక్రిడిటేషన్ విధానంలో వీరిని తగిన గుర్తింపు ఇవ్వడం లేదు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ అన్యాయంగా ఇవ్వకపోవడం స్వతంత్ర వార్తారిపోర్టింగ్‌ను ఆగింపుగా మార్చి, ప్రెస్ స్వేచ్ఛను నేరుగా ప్రభావితం చేస్తుంది. జర్నలిస్టులు ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య సంబంధాన్ని సృష్టించే వంతెన. పరిపాలనా అవరోధాల ద్వారా జర్నలిస్టులను బల హీనపరచడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలహీన పరచడం. అక్రిడిటేషన్ సమాన, సమగ్ర, పారదర్శక ప్రక్రియగా ఉండా లి, వ్యత్యాస లేదా అన్యాయం సాధనం గా కాకుండా ఉండాలి. అక్రిడిటేషన్ వృత్తిపరమైన పని, నైతిక జర్నలిజం, సాక్ష్య పూర్వకమైన ప్రామాణికతల ఆధారంగా ఉండాలి, వ్యక్తిగత జోక్యం లేదా అస్పష్ట ప్రమాణాల ఆధారంగా కాదు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పష్టమైన, పారదర్శక అక్రిడిటేషన్ విధానాన్ని ప్రకటించాలి. దరఖాస్తుల పరిశీలనకు ఖచ్చితమైన గడువులు నిర్ధారించాలి. జర్నలిస్టుల ప్రాతినిధ్యంతో కమిటీలను ఏర్పాటు చేయాలి. డిజిటల్, ఫ్రీలాన్స్, గ్రామీణ జర్నలిస్టులను గుర్తించాలి అక్రిడిటేషన్ వివక్ష రహితం, రాజకీయ భక్తి రహితంగా ఉండేలా చూడాలి. జర్నలిస్టులు ప్రత్యేక హక్కులు కోరడం లేదు. వారు కోరేది వారి బాధ్యతకు తగిన గుర్తింపు మాత్రమే. అక్రిడిటేషన్ సమస్యను పరిష్కరించడం కేవలం పరిపాలనా అవసరం కాదు. ప్రజాస్వామ్య బాధ్యత. తెలంగాణ ప్రభుత్వం వెంటనే, సున్నితమైన విధంగా చర్య తీసుకుని జర్నలిస్టుల నమ్మకాన్ని పునరుద్ధరించాలి, అలాగే ప్రజాస్వామ్యపు నాల్గవ స్తంభాన్ని బలపర్చాలి.